# ఋణం ★

రచన : శ్రీ తమ్మిశెట్టి రామారావు.

(గత సంచిక తరువాయి)

ఆలోచిస్తూ నడుస్తున్నాడు శ్రీనాథు

అమెక్కనే వాళ్ళదగ్గర చాలా డబ్బు వుంటుందంటారు. అదెంతవరకు నిజమో? అదే నిజమైతే బావుణ్ను. మాలతి తన మాట కాదనదు. తను నిజంగా సినిమా హీరోనని తెలిస్తే కొండంత పొంగిపోతుంది. ఆరోజే ఆమె తనని సినిమా నటుడు అనుకుంది మరి.

గేటు సమీపిస్తున్న కొలది అనుమానాలే ఎక్కువయ్యాయి శ్రీనాథులో.

ఏమో? ఆ అమ్మాయి దగ్గర డబ్బువున్నా, తనకి ఇస్తుందా? అడగడం ఎలా?

అక్కడే తను తచ్చాడుతున్నాడు శ్రీనాథు.

తనని చూసి దేకతూ వచ్చింది మాలతి.

'బాబుగారా?' అంది నవ్వుతూ.

'బాగున్నావా!' అదోలా అన్నాడు శ్రీనాథు.

'నా బాగుకేంగాని. అప్పుడు తమరోవని మీదెల్లిరారు. ఆ పనైందా బాబూ' గుర్తు చేసింది మాలతి.

'అయింది. నన్ను సినిమా యాక్టరుగా తీసుకున్నారు. రేపే షూటింగు వుంది. నన్ను రమ్మనమని టెలిగ్రాం కూడా ఇచ్చారు. బయలుదేరాను. కాని ట్రైన్లో నా సూటుకేసు ఎవరో కొట్టేశారు. చూసుకోలేదు నేను. తీరా టిక్కట్టు ఎగ్జామినరు వచ్చి నన్ను ఈ స్టేషన్లో దింపేశాడు. టిక్కట్టు కూడా నాదగ్గర లేనందున. ఎంత చెప్పిన నమ్మలేదు. పైగా హేళన చేశాడు. ఇప్పుడేమీ తోచడం లేదు'

'అయ్యోపాపం! మీకెంత ఆపదొచ్చింది? ఇప్పుడెలా?'

'నువ్వు నాకు చిన్న వుపకారం చెయ్యగలవా మాలతీ'

'ఏం వుపకారం?'

'నీదగ్గర డబ్బేమైనా వుంటే ఇవ్వగలవా? మళ్ళీ నీ డబ్బు పువ్వుల్లో పెట్టి ఇచ్చేస్తాను'

ఆమె ముఖంలో మతాబాలాంటి నవ్వు వెలిగింది. కొంత తటపటాయించింది.

'వున్నా: నా ముష్టి డబ్బులు మీకెందుకు బాబూ'

'డబ్బు పరబ్రహ్మ స్వరూపం. అలా అనకూడదు. నీకు ఇష్టం లేకపోతే మానెయ్యి. నా మీద నమ్మకం లేదనుకుంటాను'

---

నిచ్చి, తమ తమ జీవిత భాగస్వాములను ఎంపిక చేసుకుంటున్నారు. కుటుంబ జీవిత సౌఖ్యాన్ని అనుభవిస్తున్న మగవారు తమ భార్యలు జీవితాంతం ఆకర్షణీయంగా, ఆహ్లాదకరంగా వున్నారని చెప్పడం గమనార్హం.

గుణగణాల్లో పొంతన కుదురడం కుటుంబ జీవనం సాఫీగా సాగేందుకు అత్యావశ్యకమని సామాజిక విశ్లేషణ తెలుపుతున్నది. అన్యోన్యంగా జీవిస్తున్న దంపతులు తమలో ఒకరి వల్ల మరొకరి శీల సంపద మెరుగులు దిద్దుకున్నదని ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు. అసంతృప్తి కరమయిన వైవాహిక జీవనం ఆయా వ్యక్తుల గుణశీలాల వికాసానికి హానికరమని తేలింది. సుఖమయిన మనిషి మంచివాడుగాను, మంచి మనిషి సుఖవంతుడుగాను వుంటాడన్న సూక్తి వాస్తవమని పరిశీలన మరోమారి రుజువు పరచింది.

'మీ మీద నమ్మకం లేక్కాదు. పోనీ... కానీ మీ కెంత కావాల'

'యాభై రూపాయిలు'.

అబ్బో గొప్పచిక్కే వచ్చింది. అంతడబ్బా? అయితే వుండండి, ఈ పరసులో కూడా యాభయ్ వున్నాయి. ఇక్కడ రెండు బస్సులు గుద్దుకున్నాయి. ముగ్గురి పేణాలు కూడా పోనాయి. ఈ పరసు అక్కడ తుప్పల్లో దొరికింది. ఇంద తీసికెళ్ళండి' ఎంతో వినయంగా ఇచ్చింది.

'మాలతీ! నీ మేలు జన్మలో మరిచిపోను. నీ ఋణం వెంటనే తీర్చుకుంటాను'

'ముందు బేగ బయలెల్లండి బాబూ! మీ సినిమా నేను తప్పకుండా చూడాల'

♦ ♦ ♦

గేటు దగ్గర కారాపాడు శ్రీనాధు! అప్పుడే దాదాసాహెబ్ గేటు వేసేస్తున్నాడు. మాలతి జాడ అక్కడ కనబడలేదు. చుట్టూ చూశాడు శ్రీనాధు. గేట్ మేన్‌ని అడిగితే అన్నివివరాలు తెలుస్తాయని అనుకున్నాడు. గేట్లు మూసేసి తీరుబడిగా బీడీ కాల్చుకుంటున్నాడు దాదా సాహెబ్.

'ఇక్కడ అడుక్కునే కుంటి అమ్మాయి ఏదండి? హుందా తనాన్ని తెచ్చుకుంటూ అన్నాడు.

'ఎందుకండి' అన్నాడు దాదాసాహెబ్.

'ఆమెతో ముఖ్యమైన పనివుంది'

వికలాంగుల సంవత్సరం అని పేపర్లలో రాస్తున్నారు. ఆమెకి ఏదైనా వుపకారం గాని చేయడానికవచ్చారేమో అనుకున్నాడు దాదా సాహెబ్. కానీ అంతలోనే అతని కళ్ళంట అశ్రువులు జలజలా రాలాయి.

'ఆమె గురించి అడిగితే మీరు దుఃఖిస్తున్నారు. ఆమెకేమైనా ప్రమాదం జరగలేదు కదా'

బీడీ అవతల పారేసి, కూర్చోండి చెపుతాను అన్నాడు దాదా సాహెబ్.

§ § §

ఆ రోజు తన అభిమాన నటుడు శ్రీనాధు నటించిన 'శీలానికి చోటెక్కడ!' సినిమా విడుదలయిందని పేపర్లో చూసింది మాలతి. దానికి సినిమాలపిచ్చి ఎక్కువ. అందులోను తన అభిమాన నటుడు వున్నాడని, అతన్ని ఇంతకుముందే తనకు తెలుసని చాటింపువేసి చెప్పి పొంగిపోయింది. నా దగ్గర పది రూపాయలు కూడా అప్పుతీసుకుని బస్సులో పట్నం వెళ్ళింది.

మాలతి సినిమా చూసి వచ్చి వూళ్ళో బస్సు దిగింది. ఇక్కడికి రావడానికి రిక్షాలో బయలుదేరింది. కాని కొందరు తాగుబోతు లామెను దొంగలమదుం దగ్గర అటకాయించారు. రిక్షావాణ్ణి కొట్టి తరిమేశారు. మాలతిని మానభంగం చేసి, చంపి పారిపోయారు. రిక్షావాడు పోలీసు

మా తయారింపులు :—

Phone : 22465

♦ డాక్టర్, ♦ ఏర్‌కూల్,

♦ గోల్డ్‌విన్, ♦ లైఫ్,

♦ టిప్‌టాప్, ♦ విలెట్.

TRADE MARK

Regd No. 306682

♦ టర్కీ నిట్టింగ్స్ ♦

లక్ష్మీనగర్, తిరుపూర్ - 2.

రిపోర్టు ఇచ్చాక ఈ విషయాలు తెలిసాయి. ఇంటి దాన్ని నాకేమని ఇన్నాళ్ళు భయం లేకుండా తిరిగింది. కాని ఆ కామాంధులు దాన్ని బలితీసుకున్నారు. కామానికి కళ్ళు లేవని నిరూపించారు.

♦ ♦ ♦

దాదా సాహెబ్ చెప్పింది విని ఆశ్చర్య పోయాడు శ్రీనాధు. గ్లిసరిన్ లేకుండానే అతని కళ్ళు చెమ్మగిల్లాయి.

'బాబూ! మాలతి మీ కే మౌతుంది' అడిగాడు దాదా.

'ఆమె అభిమానించే నటుణ్ణినేనే. ఆమెని చూడాలని, ఆమె ఋణం తీర్చుకోవాలని వచ్చాను. కాని ఋణపడి వెళ్ళిపోతున్నాను'.

'మీరు మాలతికి ఋణపడ్డారా?'

'ఔను! ఆపదలో నాకు రక్తం ఇచ్చింది. నేను ఈనాడు నటుడుగా రాణించడానికి ఆమే కారణం. ఆమెకి ఐదువేలు ఇద్దామని తీసుకొచ్చాను'

'బాబూ! మీరు మంచి వారిలా వున్నారు. మీ రిచ్చే ఆడబ్బు ఏదైనా స్త్రీల సంక్షేమ శరణాలయానికి మాలతి పేరున ఇవ్వ కూడదూ!'

'ఇవ్వను నేనే ఆ త్యాగమూర్తి పేరున ఒక స్త్రీ సంక్షేమ శరణాలయం కట్టిస్తాను, వస్తాను' బరువుగా కదిలాడు శ్రీనాధు.

(సంపూర్ణం)



# ఆడపిల్లల తండ్రి

♦ రచన : శ్రీ బి. వి. పట్నాయక్ ♦

'ట్రుక్ టక్' అని శబ్దంతో వచ్చి తలుపుతీసింది లక్ష్మి తలుపు తీసేసరికి ఎదురుగావున్న వ్యక్తిని చూసింది. ఆరు అడుగుల పొడవు కొద్దిపాటి తెలుపు, పూర్వం మునిషిలా పంచా కమీజు, ఒక చేతిలో గొడుగు ఒక చేతిలో సంచి భుజం మీద తువ్వాలు. ఈ లక్షణాలున్న వ్యక్తిని చూసి పెళ్ళిళ్ళ పేరయ్య అని ఊహించింది.

'ఎవరండి మీరు? ఎవరు కావాలిమీకు?' అని ప్రశ్నించింది లక్ష్మి.

'చూస్తుంటే తెలీ లేదమ్మా! నేను ఎవర్నో. వూరంతా అనుకుంటారు పెళ్ళిళ్ళపేరయ్య అని. అదిసరేకాని మీ ఆయనగారు ఇంట్లో లేరా?' అని ప్రశ్నించాడు పెళ్ళిళ్ళ పేరయ్య.

'పైన అలా నిల్చుండి పోయారు రండి ఇంటిలోనికి' అంటూ ఇంటిలో సోఫా చూపించింది లక్ష్మి.

'మా శ్రీవారు చిన్న పనిమీద పార్వతీపురం వెళ్ళారు ఈరోజు పదకొండు గంటలకు వచ్చేస్తాను అన్నారు. ఇప్పుడు టైమ్‌కూడ పదకొండు అయ్యింది. చినమేరంగి-పార్వతీపురం బస్సులో రావచ్చు' అని సమాధానమిచ్చింది లక్ష్మి.

'అమ్మాయి! నీపేరేమమ్మా?' అని ప్రశ్నించాడు పెళ్ళిళ్ళ పేరయ్య.

'నా పేరండి లక్ష్మి' అని సమాధానమిచ్చింది లక్ష్మి.